# దేవుడు మనతో ఎట్లు మాట్లాడును?

**(*How does God speak to us?*)**

—డెల్టన్ హౌస్

విశ్వాసుల మని చెప్పుకొనుచున్నవారు కలిగియున్న ప్రాథమిక భిన్నాభిప్రాయములలో, దేవుడు తన చిత్తము నెట్లు తెలియజేయు ననునది ఒకటై యున్నది. ఆయన మన చెవులలో రహస్యముగా చెప్పుననియు, అద్భుతరీతిగా మన హృదయములలో ఉంచుననియు, జీవించుచున్న మానవులద్వారా బయల్పరచుననియు, ఒక సంఘము ద్వారా ఇచ్చుననియు, పరస్పర విరుద్ధమైన పుస్తకములలో వ్రాయించు ననియు, ప్రకృతిద్వారా ప్రత్యక్ష పరచుననియు, బైబిలుద్వారా అను గ్రహించుననియు అనేకులు చెప్పుకొనుచున్నారు. మరికొందరు నేటి కాలమందున్న ప్రవక్తలద్వారాను, స్వప్నములద్వారాను, దర్శనముల వలనను, అంతర్వాణి వలనను బయల్పడు చున్నదని ప్రకటించు చున్నారు. ఇదంతయు దేవుని చిత్తముకాని గందరగోళము తప్ప మరేమియును కాదు. దేవుడు మనతో ఏవిధముగా మాట్లాడును? ఆయన ఎట్లు మాట్లాడును? ఆయన ఏ పద్ధతిని వినియోగించును? మనము కలిగియున్న భిన్నాభిప్రాయములకు, గలిబిలికి దేవుడు కర్తకాడు.

దేవుడు తన చిత్తమును యెన్నడు అబద్ధపు వక్తలద్వారా తెలియజేయలేదు. (ద్వితీ 13:1-5; యెషయా 8:19, 20; యిర్మియా 23:28-32). ఆయన మానవులతో నానావిధములుగా మాట్లాడెను (హెబ్రీ 1 : 1).

1. దేవు డొకప్పుడు మనుష్యులతో నేరుగా మాట్లాడెను.
   - (a) ఆదాము (ఆది 2:16, 17; 3:3; 9-19).
   - (b) కయీను (ఆది 4:5; 9-15).

(c) నోవహు (ఆది 7:1-4; 9:1-17).

2. దేవు డొకప్పుడు స్వప్నములద్వారా మనుష్యులతో మాట్లాడెను.

(a) అబీమెలెకు (ఆది 20:3-6).

(b) లాబాను (ఆది 31:24).

(c) సొలొమోను (1 రాజులు 3:5-15).

3. దేవు డొకప్పుడు దర్శనములద్వారా మానవులతో మాట్లాడెను.

(a) అబ్రాహాము (ఆది 15).

(b) నాతాను (2 సమూ 7:4-17).

(c) దానియేలు (దానియేలు 2:19).

4. ఆయన ఒకప్పుడు దేవదూతలద్వారా మాటలాడెను.

(a) హాగరు (ఆది 16:7-14).

(b) అబ్రాహాము (ఆది 22:11-18).

(c) బిలాము (సంఖ్యా 22:31-35).

5. క్రొత్త నిబంధన కాలమందును ఆయన స్వప్నములద్వారాను, దర్శనములద్వారాను, దేవదూతలద్వారాను మాటలాడెను (మత్త. 2:12, 22; లూకా 1:11-20; 1:24-38; 2:9-15; అపొ. కా. 8:26; 12:7-10; 27:23, 24; 9:10-16; 11:5-9; 16:9; 18:9, 10; 26:19).

బైబిలు కాలమందు దేవుడు యేమి మాట్లాడుననునదిప్పుడు సమస్యకాదు. కాని ఆయన నేడు మనతో స్వప్నములద్వారా, దర్శనములద్వారా, దేవదూతలద్వారా, జీవించుచున్న ఆత్మావేశులైన మానవులద్వారా మాట్లాడుచున్నాడా?

ఈ క్రింది విషయముల నాలోచించుము :—

1. దేవుని చిత్తమంతయు ఏకీభవించి యుండును :—

(a) దేవుని ప్రవక్తయైన మోషే పాతనిబంధన చట్టము నిచ్చెను.

ఆ కాలము నుండి క్రీస్తువరకు ప్రకటించిన వారందరు ఆయ నతో ఏకీభవించిరి. ఆవిధముగా చేయనట్లయితే అతడు అబద్ధ ప్రవక్త యని రుజువగును (ద్వితీ 4:2; 13:1-5).

(b) దేవుని కుమారుడైన క్రీస్తు క్రొత్త నిబంధనచట్టము నిచ్చెను (హెబ్రీ 1:2; 9:15).

ఆకాలము నుండి లోకాంతమువరకు దానికి విభిన్నముగా మాట్లాడరాదు. మాట్లాడిన యెడల అతడు అబద్ధ ప్రవక్త యనుటకు అదియే రుజువు (2 యోహాను 9). యేసును, అపొస్తలులును యేమి బోధించిరో దానికి విరుద్ధముగా యే స్వప్న మైనను, దర్శనమైనను లేక ప్రత్యక్షతయైనను ప్రకటింపబడిన, యెడల దానిని తృణీకరించవలెను.

2. దేవుని సత్యమంతయు క్రీస్తుద్వారాను, అపొస్తలులద్వారాను బయల్పరచబడెను.

(a) జీవమునకును భక్తికిని కావలసిన ప్రతివిషయము బయల్పరచ బడెను (2 పేతురు 1:3).

(b) లేఖనములు మనలను ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపరచుచున్నవి (2 తిమోతి 3:16, 17).

(c) యేసు మన విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునై యున్నాడు (హెబ్రీ 12:2). ఆయనకు విధేయులగు వారందరి రక్షణకు కారకుడై యున్నాడు (హెబ్రీ 5:9).

(d) అపొస్తలులు సర్వసత్యములోనికి నడిపింపబడుదురని ఆయన వారికి వాగ్దానముచేసెను (యోహాను 16:13; 14:26). వారు ప్రకటించిన వాక్యము దేవుని వాక్యమై యుండెను (1 థెస్స 2 : 13).

(e) క్రీస్తును, అపొస్తలులును సత్యమును ప్రకటించినట్లయితే అప్పటి నుండి ప్రకటింపబడుచున్న బయల్పాటు ఆకాలము నుండి వారి బోధలకు సరిపడి ఉండవలెను.

(f) జీవమునకును భక్తికిని కావలసిన సత్యమంతయు మొదటి శతాబ్దములోనే ఈయబడిన యెడల జీవమునకును భక్తికిని అవసరమగున దేదియు బయల్పడునట్లు వదలిపెట్టబడలేదు (2 పేతురు 1:3).

(g) ఆ ఒకేబోధ యెల్లకాలమునకు ఒక్కసారే బయల్పడెను (యూదా 3).

(h) అపొస్తలులు ప్రకటించిన సువార్తగాక మరియొకటేదైనను బోధించిన యెడల వానిపై దేవుని శాపము నిలచియుండును (గలతీ 1:8, 9). వారు ప్రకటించిన సువార్త రక్షించుటకు దేవుని శక్తియై యుండెను, ఎన్నటికిని శక్తిగలదై యుండును (రోమా 1:16).

3. క్రొత్త నిబంధనలో ఉదహరింపబడిన దర్శనములు, దేవదూతలు, స్వప్నములు, క్రీస్తును అపొస్తలులును ప్రకటించిన శుభవర్తమానమును సిద్ధపరచుటకు ప్రకటించుటకు సహాయపడెను. దేవుని గూర్చి తెలిసికొనుటకు కావలసిన యంతటిని, యేసును గూర్చి తెలిసికొనుటకు అవసరమైన దానిని, రక్షణ బొందుటకు, దేవుని సేవించుటకు కావలసిన దానినంతటిని బైబిలు బయల్పరచుచున్నది. దేవుడు బయల్పరచిన దానికంటె యెక్కువైనది ఏదియు లేదు.

4. మనకు లేఖనములున్నవి. దేవుడు జూపిన త్రోవను అవి మనకు ఉపదేశించును. నేడు ఆయన చిత్తమును గూర్చిన జ్ఞానమును మనకు స్వప్నములద్వారాను, దర్శనములవలనను, ప్రవక్తలమని ఆరోపించుకొనుచున్న వారిద్వారాను మనకీయడు. ఆయన చిత్త

మును యేసుద్వారాను, అపొస్తలులద్వారాను బయల్పరచెను. బైబిలునందు ఆ ప్రత్యక్షత మనకున్నది. యేసైనను, అపొస్తలులైనను ఒక సిద్ధాంతమునుగాని ఆచారమునుగాని బోధింపని యెడల మనకును దానితో పనిలేదు. దేవుడు తన కుమారునిద్వారా మనతో మాట్లాడెను (హెబ్రీ 1:2). దేవుని కుమారుడు యేమి చెప్పుచున్నాడో తెలిసికొనుటయే దేవుని చిత్తమును తెలిసికొనుటకు మొదటి మెట్టగును.

---

## క్రైస్తవ్యము మతశాఖ సంబంధమైనది కాదు

—రేమండ్ కెల్సీ.

నీ మతం ఏంటి, అని యేవ్యక్తయినా నన్ను ప్రశ్నిస్తే, నేను క్రైస్తవుడనని అతనికి జవాబిస్తాను. అయితే అతనికి సరైన జవాబీయకుండా తప్పించుకున్నానని అతడు భావిస్తాడు. క్రైస్తవుడు అను పదానికి యీనాడు ఏలాంటి ఉపవర్గాలు లేకుండా ఉండుట కేవలం హాస్యాస్పదంగా తీసికోబడింది. "అవును నీవు క్రైస్తవుడవు అని నాకు తెలుసు, గాని యే రకం క్రైస్తవుడవు ?" అని ఆలాంటివారు ప్రశ్నిస్తా ఉంటారు. "నేను యే రకం క్రైస్తవుడను కాను, గాని క్రొత్త నిబంధన కాలంలో ప్రజలు యేలాంటి క్రైస్తవులో అలాంటి క్రైస్తవుడనే" యని నేను వారికి తిరుగు జవాబిస్తాను. అవును, గాని "ఏ మతశాఖకు చెందావు ?" అని వారు మళ్ళా ప్రశ్నిస్తారు. "నేను యే మతశాఖకు చెందను" అని నేను వారి కిచ్చు జవాబై యుండును.

— "అదేమి, నీవు తప్పకుండా యేదో మతశాఖకు సభ్యుడవై యుండాలి" అని వారంటారు. అయితే నేను వారి కిచ్చు జవాబు యిలా వుండును: "నా జీవితములో నేనెప్పుడు యే మతశాఖలోను చేరలేదు. నేనుమాత్రం క్రైస్తవుడను—కేవలం ప్రభువు సంఘ

# Christian Growth

*For more FREE sermon outlines and Bible study materials online, visit [https://christian-growth.com](https://christian-growth.com)*

Christian-Growth.com offers sermon outlines, Bible studies, PowerPoint files, and gospel literature to inform and encourage Christians in all walks of life and in every part of the world. These materials are offered freely to all who wish to grow in grace and in the knowledge of our Lord and Savior Jesus Christ (2 Peter 3:18) and bear in their lives the "fruit of the Spirit" (Galatians 5:22-23).

You may use, copy, or distribute these outlines offline provided you do it free of charge. We hope you visit us often to find biblical material for your personal Bible study, sermon preparation, or Bible class. If you wish to share your faith with others on a personal basis, we have tracts on many religious topics that you might find useful.